విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 21 జూన్ 2025 8 పేజీలు

సీపీఐ జిల్లా మహాసభలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి వరుసుగా మరో రెండు రోజులు
- ఏర్పాట్లలో ఆహ్వాన సంఘం
- ఎర్ర జండాలు, తోరణాలతో నిండిపోయిన దర్శి పట్టణం
- హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు
- మహాసభలకు హాజరు కానున్న జిల్లాకు చెందిన వందలాది మంది ప్రతినిధులు, నాయకులు

విశాలాంధ్ర- దర్శి : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 17వ జిల్లా మహాసభలకు దర్శి పట్టణం సిద్ధం అయినది. శుక్రవారం స్థానిక పిజీన్ కళ్యాణ్ మండపములో ఏర్పాట్లను నియోజకవర్గ కార్యదర్శి మాడపకుల రమేష్, కనిగిరి నియోజకవర్గ కార్యదర్శి ఎస్డి యాసిన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రవికుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభలకు దర్శిని ఎర్రజెండాలతో, సీపీఐ తోరణాలతో అలంకరిస్తూ జిల్లా మహాసభలకు

సర్వం సిద్ధం చేశారు . ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం మహాసభ ప్రారంభం జరుగుతుందని చెప్పారు. ఈ మహాసభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య, మాజీ ఎమ్మెల్సీ సీపీఐ రాష్ట్ర నాయకులు పీజే చంద్రశేఖర రావు పాల్గొంటున్నట్లు తెలిపారు. నేటి నుంచి 22,23 తేదీల్లో కూడా మహాసభలు జరుగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, సీపీఐ నాయకులు జూపల్లి కోటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేస్తాం

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-మద్దిపాడు : రైతుల వద్ద ఉన్న నల్లబర్లీ పొగాకు మొత్తాన్నీ కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. మద్దిపాడు మండలం గార్లపాడు గ్రామంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీ.బి.ఎన్.విజయ్ కుమార్‌తో కలిసి శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన పొగాకును వారు పరిశీలించారు. రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని చీమకుర్తి, మద్దిపాడు, పామూరు, దొనకొండ, కొత్తపట్నం, ముండ్లమూరు, పొదిలి, తాళ్లూరు, నాగులుప్పలపాడు, ఒంగోలు వంటి 10 మండలాలలో 1088 మంది రైతులు 4841 ఎకరాల విస్తీర్ణంలో నల్లబర్లీ పొగాకు సాగు చేసినట్లు మిగతా 2 లో ...

నేడు కొమ్మాలపాడులో సీపీఐ మండల మహాసభ

2లో

హాజరుకానున్న మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్

జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన రామయ్య

ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు

విశాలాంధ్ర-కందుకూరు : ఏపీయూడబ్ల్యూజే పూర్వపు రాష్ట్ర నాయకులు, సీనియర్ పాత్రికేయులు, ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు కంచర్ల రామయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కంచర్ల భౌతికకాయాన్ని ఎపియుడబ్లూజె రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు శుక్రవారం సందర్శించి ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయుడబ్లూజే)కు ఆయన చేసిన సేవలకు గుర్తుగా పార్థివ దేహంపై యూనియన్ పతాకాన్ని కప్పి, పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. తండ్రి మరణంతో శోక సంద్రంలో మునిగిపోయిన ఆయన కుమారులు విజయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ శ్రీకాంత్‌లను ఐవి సుబ్బారావు ధైర్యం చెప్పి ఓదార్చారు. 1987లో రామయ్య మిగతా 2 లో ...

11లక్షల మందితో ఒకే సమయంలో 'యోగ'

3 లో..

మత్స్యకారుల ఆందోళన

- తీరంలో ఇసుక దిబ్బలు చదునుచేసి రిసార్టులు నిర్మాణం
- సీమౌత్ మూసివేతలపై తొమ్మిది గ్రామాల మత్స్యకారుల నిరసన
- అధికారులు ప్రజాప్రతినిధులు కుమ్మక్కై దోచుకుంటున్నారని ఆరోపణలు
- చర్యలు తీసుకోవాలని రాజకీయ, ప్రజాసంఘాల డిమాండ్

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల చీరాల మండలాల మధ్య ఉన్న సముద్ర తీరం ఉద్భృతంగా మారింది...తొమ్మిది గ్రామాలకు చెందిన మత్స్యకారులకు జీవనాధారంపై రియలర్టర్లు రిసార్టులు నిర్మాణదారులతో మా జీవనం అగమ్యగోచరంగా మారుతుందని ఆందోళనతో అట్టుడుకుతుంది. రెవెన్యూ, పంచాయతీ రాజ్ శాఖల అధికారుల సహకారంతో సీమౌత్ మూసివేసి, తీరంలోని ఇసుక దిబ్బలను చదును చేసిన బుర్ల వెంకటరావుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, సీమౌత్ పునరుద్ధరించాలని మత్స్యకార, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. శుక్రవారం ఉదయం బాపట్ల చీరాల మండలాల సరిహద్దు సముద్ర తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ పరిధిలో బుర్ల వెంకటరావు నిర్మించిన రిసార్ట్ వద్ద తొమ్మిది గ్రామాల మత్స్యకారులు ఆందోళనకు దిగారు. ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు మద్దతుగా మత్స్యకార సంఘాలు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచాయి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫిషర్మెంట్ జేఏసీ నాయకులు హైకోర్టు న్యాయవాది సైకం రాజశేఖర్ మాట్లాడుతూ సీమౌత్ మూసివేసి ఇసుక దిబ్బలను చదువుచేసిన బుర్ల వెంకటరావు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మత్స్యకారులకు మద్దతుగా నిలవాల్సింది పోయి, బుర్ల వెంకటరావుతో మిగతా 2 లో ...

నేడు కొమ్మాలపాడులో సీపీఐ మండల మహాసభ

హాజరుకానున్న మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్

విశాలాంధ్ర - సంతమాగులూరు : సీపీఐ సంతమాగులూరు మండల 7వ మహాసభ కొమ్మాలపాడులో శనివారం జరగనుందని మండల సమితి కార్యదర్శి మల్లెల ఏసోబు, సహాయ కార్యదర్శులు కాలేషాగారి ఖాదర్ బాషా, అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం పార్టీ నేతలు షేక్.ముస్తఫా, కాలేషాగారి వలి, రమణయ్య తదితరులతో కలిసి కొమ్మాలపాడు ప్రధాన రహదారిపై, బ్యాంకు వీధి, సభా ప్రాంగణంలో పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ మహాసభలకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్, బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి తుమ్మల పూర్ణచంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. కావున మండలంలోని సీపీఐ నేతలు, కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

24న వైయస్ షర్మిల ఒంగోలు పర్యటన

విశాలాంధ్ర-కొండేపి : ఈనెల 24వ తేదీ మధ్యాహ్నం రాష్ట్ర కాంగ్రెస్ బలోపేతానికి రాష్ట్ర విభజన హామీలు కేంద్రం నెరవేర్చేటట్టు చేయడానికి కార్యకర్తలను సన్నద్ధం చేయడానికి ఏపీసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఒంగోలు పర్యటనను విజయవంతం చేయాలని కొండేపి నుండి జన సమీకరణ జరగాలని కొండేపి నియోజకవర్గ మండల అధ్యక్షులకు కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కొండేపిలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పూర్వ వైభవానికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని ప్రజలు కూడా బిజెపి ప్రభుత్వం మీద విసిగిపోయారని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకొని ఒక నిర్ణయాత్మక శక్తిగా రాష్ట్రంలో ఎదుగుతుందని స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి కలలను నెరవేర్చేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని ఆశ ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్నం ప్రసన్న రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులకు న్యాయం జరగాలంటే దళితులపై దాడులు ఆగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వస్తే తప్ప దళితులకు న్యాయం జరగదని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కొండేపి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుంటపల్లి శ్రీనివాసరావు,జరుగుమల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు,టంగుటూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీ శశి కుమార్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్ కాంగ్రెస్ నాయకులు పోలయ్య, రవికుమార్,ఇతర కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి కమిటీలే పార్టీ అభివృద్ధికి దోహదం

విశాలాంధ్ర-పామూరు : సమర్థవంతమైన గ్రామ కమిటీలే పార్టీ అభివృద్ధికి దోహదపడతాయని, మాజీ స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్, మండల పరిశీలకులు యస్.కె కపిల్ బాష అన్నారు. శుక్రవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో ఇటీవల జరిగిన పార్టీ సంస్థ సమస్థాగత ఎన్నికల పై సమీక్ష సమావేశం మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ముందుగా పలు గ్రామాలను కపిల్ బాషా మండలం లోని పలు గ్రామాలను పర్యటించి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కపిల్ భాషా మాట్లాడుతూ గ్రామస్థాయి కమిటీలు సమస్యలును తెలుసుకొని పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు.

నేడు దర్శిలో యోగాంధ్ర

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 6 గంటల నుండి యోగా కార్యక్రమం ప్రారంభమవుతుందని దర్శి పురపాలక సంఘం కమిషనర్ మహేశ్వర రావు తెలిపారు.

ఈవీఎంల గోడౌన్ వద్ద నిరంతరం భద్రత ఉండాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాకు సంబంధించి ఈవిఎంలను భద్రపరచిన గోడౌన్ వద్ద నిరంతరం పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి శ్రీమతి ఏ తమీమ్ అన్సారియా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఒంగోలు నగరంలోని మామిడిపాలెంలో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు (ఇవిఎం) గోదాములను శుక్రవారం స్టేట్ ఎలక్షన్ డిప్యూటీ సీఈఓ విశ్వేశ్వరరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ లో భద్రపరచిన ఈవిఎం యంత్రాలు బి.యు లు, సియులు, వివిప్యాట్లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. అప్రమత్తంగా ఉండాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఒ లక్ష్మీ ప్రసన్న, కలెక్టరేట్ సూపరింటిండెంట్ శ్రీనివాస రావు., వివిధ రాజకీయ పార్టీల తరపున, వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నుండి కోనేటి వెంకటరావు, బీజేపీ తరపున గుర్రం సత్యం, మాకినేని అమర్ సింహా , కాంగ్రెస్ పార్టీ తరపున ఎస్.కె రసూల్, మరియు , రాజశేఖర్ రెడ్డి,ఉపేంద్ర, నవీన్, ఇతర రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. తద్వారా 50,380 క్వింటాళ్ల పొగాకు దిగుబడి వచ్చినట్లు తెలిపారు. రైతుల వద్ద ఉన్న నల్లబర్లి పొగాకు మొత్తాన్నీ మార్ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులెవరూ ఆందోళన చెందవద్దని ఆమె భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే విజయ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రలో తొలిసారి నల్లబర్లీ పొగాకును మార్ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయిస్తున్నట్లు చెప్పారు. హెచ్.డి.ఎం. రకం పొగాకును కిలో రూ.120, హెచ్.డి.ఎక్స్. రకం పొగాకును కిలో రూ.60 చొప్పున అధికారులు కొనుగోలు చేస్తారని ఆయన తెలిపారు. మార్క్ ఫెడ్కు విక్రయించాలనుకునే రైతులు ముందుగా సీఎం యాప్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. తద్వారా రైతులు ఏ రోజు ఏ ప్లాట్ ఫారం వద్దకు పొగాకును తీసుకురావాలో వారి మొబైల్ కు ముందస్తు సందేశం వస్తుందని వివరించారు. ఈ నిబంధనలు పాటించి అధికార యంత్రాంగానికి సహకరించాలని రైతులకు ఆయన సూచించారు. తమది రైతులకు అండగా నిలిచే ప్రభుత్వమని, పూర్తిస్థాయిలో నల్లబర్లి పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా మార్క్ ఫెడ్ సంస్థ మేనేజర్ హరికృష్ణ, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ప్రాజెక్టు మేనేజర్ కళ్యాణ్ రామ్, డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన రామయ్య

(మొదటిపేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఒంగోలులో మొదటి సారిగా యూనియన్ రాష్ట్ర మహాసభలు దిగ్విజయంగా జరిగాయని, తిరిగి ఈ నెలలో ఒంగోలులో యూనియన్ రాష్ట్ర మహాసభలు

జరగనున్న నేపథ్యంలో రామయ్య మృతి చాల బాధాకరమని ఆయన అన్నారు. అలాగే రామయ్యతో తనకున్న నాలుగు దశాబ్దాల సుదీర్ఘ పరిచయాన్ని, జర్నలిస్ట్ సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన కృషిని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాడు ఈనాడు పత్రికలో విలేకరిగా అవకాశం ఇచ్చి జర్నలిస్టుగా ప్రోత్సహించిన గొప్ప వ్యక్తి, ఆదర్శప్రాయులు రామయ్య అని ఐవి సుబ్బారావు పాత జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. కంచర్ల రామయ్య భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు వెంట యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఐ.వెంకట రావు, యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మారెళ్ళ మురళి తదితరులు వున్నారు.

మత్స్యకారుల ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)



కుమ్మక్కు అయ్యి ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతూ ప్రజా ద్రోహానికి పాల్పడుతున్నారని రాజశేఖర్ ఆరోపించారు.

సముద్ర తీరం కబ్జా చేసిన రియల్టర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకునేందుకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమగ్రంగా దర్యాప్తు చేసి సర్వే నిర్వహించి సీహౌత్ ను పునరుద్ధరించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ దేనని ఆయన అన్నారు. సమపరిష్కారమయ్యేంత వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరని అధికారులు తక్షణమే సమస్యను పరిష్కరించని పక్షంలో తాము హైకోర్టు ను ఆశ్రయిస్తామని ఆయన జిల్లా అధికారులను హెచ్చరించారు. ఆల్ ఇండియా బి.ఎస్.పి స్టేట్ కోఆర్డినేటర్ బి.పరంజ్యోతి మాట్లాడుతూ మత్స్యకారులకు అండగా నిలవాల్సిన ప్రభుత్వ యంత్రాంగం రియల్ ఎస్టేట్ దోపిడి దొంగలకు మద్దతుగా నిలబడటం విచారకరమన్నారు. గత రెండు మాసాలుగా వేట నిలుపుదల చేసిన మత్స్యకారులు ప్రస్తుతం సముద్రంలోకి బోట్లు తీసుకువెళ్లడానికి ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడడానికి కారణమైన వెంకటరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాదు మాట్లాడుతూ 9 గ్రామాల మత్స్యకారుల పెద్దలు మత్స్యకార గ్రామాల కు సహకరిస్తూ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఐకమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.భారత కమ్యూనిస్టు పార్టీ చీరాల ఇన్చార్జి ఎన్ బాబురావు న్యాయమైన మత్స్యకారుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు మత్స్యకారులకు వెన్నంటి ఉంటాయని తెలిపారు.ఆందోళనలో ఉద్రిక్తత గత వారం రోజులు జరుగుతున్న ఆందోళనలో కొనసాగింపుగా శుక్రవారం ఉదయం జరిగిన ఆందోళనలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. తాత్కాలికంగా బోట్లు సముద్రంలోకి వెళ్లేందుకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు జెసిబి తో కొండ రాళ్లు తొలగించేందుకు ప్రయత్నం చేయగా, ప్రజా సంఘాలు మత్స్యకారులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు మత్స్యకారులకు మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సి హౌత్ ని కూర్చున్న బుర్ల వెంకట్రావు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మత్స్యకారులు రిమాండ్ చేయగా, ఫిర్యాదు ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి రామాంజనేయులు ప్రకటించడంతో మత్స్యకారులు శాంతించారు.జిల్లా కలెక్టర్ స్వయంగా వచ్చి సి హౌత్ సందర్శించాలని,రియల్ ఎస్టేట్ రిసార్ట్ యాజమాన్యాలకి సహకరించిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు నినాదాలు చేశారు.ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు మద్దతుగా నిలిచిన వారిలో సీపీఐ పార్టీ ప్రతినిధులు,ఆల్ ఇండియా బి.ఎస్.పి ప్రతినిధులు డి.జగన్మోహన్రావు,ధరణికోట లక్ష్మీనారాయణ,కాటి మార్కు, చీరాల నియోజవర్గ అభివృద్ధి సాధన సమితి ప్రతినిధులు శీలం రవికుమార్,అడ్వకేట్ ఆమెన్ జోసెఫ్,ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత మత్స్యకారుల ఐక్యవేదిక ప్రతినిధులు జి.నాగార్జున, కే.రవీంద్ర, పొన్నపూడి జాలయ్య, సూరిబాబు పూసపల్లి, చేపల గాలియ్య,ఏరిపిల్లి రమణ,చొక్కా రాంబాబు,బాధిత మత్స్యకార తొమ్మిది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

11లక్షల మందితో ఒకే సమయంలో 'యోగ'

కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : ఈ నెల 21న జిల్లాలో జరగనున్న అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో 6,458 ప్రదేశాల్లో సుమారు 11 లక్షల మందితో ఒకే సమయంలో యోగ కార్యక్రమం నిర్వహించబడునని, ప్రతి ఒక్కరూ అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం ఒంగోలులోని మినీ స్టేడియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యోగ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు, సంతనూతలపాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, బిఎన్ విజయకుమార్, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎస్ పి ఏ ఆర్ దామోదర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగా గురువు పతంజలి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, జిల్లా అధికారులు తదితరులతో కలిసి యోగాసనాలు చేశారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, ఈ సంవత్సరం 21న జరిగే అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా మన రాష్ట్రంలోని వైజాగ్ లో జరిగే యోగ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి గారు, రాష్ట్ర ముఖ్యమంత్రి గారు పాల్గొనబోతున్నట్లు తెలిపారు. గిన్నీస్ వరల్డ్ రికార్డ్ చేయబోతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది ప్రజలు, ఒక లక్షా 50 వేల ప్రదేశాల్లో ఒకే సమయంలో యోగ సాధన చేయబోతున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగా గత నెల మే 21వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో యోగ పై అవగాహన కల్పించేలా యోగాంధ్ర కాంపెయిన్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో 11 లక్షల మంది ప్రజలను యోగ కోసం రిజిస్టర్ చేసి వారందరికీ శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. రేపు జిల్లాలో జరగనున్న అంతర్జాతీయ యోగ కార్యక్రమంలో 6,458 ప్రదేశాల్లో ఒకే సమయంలో యోగ కార్యక్రమం నిర్వహించబడునని కలెక్టర్ వివరించారు.

విద్యార్థులకు పాఠ్య సామగ్రి పంపిణీ

గ్రామస్థుల స్ఫూర్తిదాయక సహకారం

విశాలాంధ్ర-సిఎస్ పురం : నల్లమడుగుల మండల పరిషత్ మోడల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య ఉపకరణాలు పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి నోటుపుస్తకాలు, పలకలు, పెన్నులు పౌచ్‌లు స్కేల్ పెన్సిళ్లు, ఎరేజర్లు, షార్ప్నర్లు వంటి ఉపకరణాలను పిల్లలకు అందించారు. ఈ విద్యా సామగ్రి పిల్లలలో చదువు మీద మక్కువను పెంచేలా చేసింది. అదేవిధంగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యామిత్ర పథకం కింద అందిన యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, బూట్లను కూడా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రామ సుబ్బారావు మాట్లాడుతూ గ్రామస్థులు ఇలా ముందుకు వచ్చి పిల్లల చదువుకు తోడ్పడటం అభినందనీయమైన విషయం. పాఠశాల అభివృద్ధికి అందరి సహకారం అవసరం. పిల్లల సంఖ్యను పెంచేందుకు అందరం కలిసి పని చేద్దాం," అని సూచించారు. ఉపాధ్యాయులు హమ్మద్, పెంచల నరసయ్య, బత్తుల రవీంద్ర ఈ కార్యక్రమంలో పాల్గొని, సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఎస్. కొండయ్య, కన్వీనర్ ఖాజావలి, గ్రామ పెద్దలు గుర్రం నాగేశ్వరరావు, అజీజ్ భాషా, వై. రామయ్య, జి. రమణయ్య, జి. చెంచయ్య, రవితేజ, ఎస్ఎంసి చైర్మన్ ఫరూక్ మాలాద్రి. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - బేస్తవారిపేట : స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రెవిన్యూ దినోత్సవ వేడుకలు తహశీల్దార్ ఎ.జితేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రెవెన్యూ సేవల గురించి వివరించారు. అనంతరం రిటైర్డ్ తహశీల్దార్ సయ్యద్ ఇస్మాయిల్‌ను ఘనంగా సన్మానించారు. అంతకుముందు తహశీల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, రెవెన్యూ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

37 ప్రశ్నలు 'కేవీఆర్' నోట్స్‌లోనివే..

- నీట్ -2025 ప్రశ్నపత్రం మా నమ్మకాన్ని పెంచింది..
- 23మంది 'కేవీఆర్ స్టార్ లైట్' విద్యార్థులకు ఫ్రీగా ఎంబీబీఎస్ సీట్లు
- అకాడమీ డైరెక్టర్ కేవీఆర్ వెల్లడి

విశాలాంధ్ర - ఒంగోలు : నీట్ -2025 పరీక్షలలో కె.వి.ఆర్ చెప్పిన ప్రశ్నలే ప్రశ్న పత్రాలలో వచ్చాయి. మొత్తం 45 ప్రశ్నలలో 37 ప్రశ్నలు కేవిఆర్ తమ విద్యార్థులకు ఇచ్చిన నోట్స్‌లో ఉన్నవి కావటం విశేషం. కె.వి.ఆర్ స్టార్ లైట్ విద్యార్థులు నీట్ 2025లో 23 మంది విద్యార్థులు ఫ్రీ సీట్లు పొందే అవకాశం ఉందని అకాడమీ డైరెక్టర్ కేవీఆర్ పేర్కొన్నారు. 2025 ప్రశ్నపత్రం లో ఫిజిక్స్ పేపర్ చాలా కష్టంగా వచ్చిందని, ఉపాధ్యాయులు సైతం సమాధానాలు చెప్పేందుకు చాలా సమయం తీసుకున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అయితే కె.వి.ఆర్ చెప్పిన క్లాస్ నోట్స్ లో 45 ప్రశ్నలకు గాను 37 ప్రశ్నలు చూపించగలిగారు. తన దగ్గర చదివిన విద్యార్థులు ఫిజిక్స్ పేపర్ ని కష్టంగా ఫీల్ అవ్వలేదని చెప్పారు. ప్రతి మోడల్ ని క్లాసులో చెప్పడం, విద్యార్థులతో చెప్పించడం ద్వారా ఇది సాధ్యపడిందని పేర్కొన్నారు. సొంత భవనాలలో, బాల, బాలికలకు వేర్వేరు క్యాంపస్ లలో విద్యను భోధించటం, వేర్వేరు హాస్టల్ వసతి తో అకాడమీ ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పామూరులో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలి

సీపీఐ నేత పోతల ప్రభాకర్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : దాదాపు 30 వేల జనాభా కలిగిన పామూరు పట్టణంలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు చేర్పులు మార్పులకు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి పోతల ప్రభాకర్ అన్నారు. ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఫలితం లేదన్నారు. ఆధార్ లో చేర్పులు మార్పులకు మండలంలోని నుచ్చుపోద, దాదిరెడ్డిపల్లి సచివాలయాలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. గతంలో పోస్ట్ ఆఫీస్ ఉన్న ఆధార్ కేంద్రం మూతపడిందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పట్టణంలోని ఏదో ఒక సచివాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, గతంలో పోస్ట్ ఆఫీస్‌లో ఉన్న ఆధార్ కేంద్రాన్ని పునరుద్ధరించాలని ప్రభాకర్ డిమాండ్ చేశారు.

అచ్చమాంబను దర్శించుకున్న కొండయ్య

విశాలాంధ్ర-పామూరు : బొట్లగూడ పంచాయతీ వెలిచి ఉన్న శ్రీ అచ్చమాంబ తిరునాల వేడుకలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం మోపాడు ప్రాజెక్ట్ సూపర్ చైర్మన్ చుంచు కొండయ్య అచ్చమాంబను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ అచ్చమాంబ దేవస్థానం చైర్మన్ అడుసుమల్లి నరసింహులు దేవాలయ ధర్మకర్త అడుసుమల్లి చెంచయ్యలు మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్యని సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్ దుద్దుకూరి మల్లికార్జున పాతర్లపల్లి రాజేంద్ర పొన్నగంటి చిన రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

కంచర్ల రామయ్య మృతికి యారవ సంతాపం

విశాలాంధ్ర-పామూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధినేత డాక్టర్ కంచర్ల రామయ్య మరణం విద్యా వ్యవస్థకు, జర్నలిజానికి తీరని లోటుని కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కందుకూరులో రామయ్య పార్థివ దేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో కోటపాటి రాజా ఉన్నారు.

ప్రతి బస్తా నమోదు చేయాలి

విశాలాంధ్ర -తాళ్లూరు: రైతులకు అవసరమైన అన్ని రకాల ఫెర్టిలైజర్స్ దుకాణాదారులు అందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయాధికారి ప్రసాద రావు అన్నారు. తూర్పుగంగవరంలో ఫెర్టిలైజర్స్ దుకాణాలను శుక్రవారం తనిఖీ నిర్వహించారు. సాయి రైతు డిపోలో స్టాక్ రిజిస్టర్, రసీదులను పరిశీలించారు. స్టాక్ నిల్వలు ప్రతి రోజు ఈ-పాస్ మిషన్‌లో నమోదు చెయ్యాలని కోరారు. ఎ వ్యక్తికి అయినా సరే పరిమితికి మించి ఎరువులు ఇవ్వరాదని చెప్పారు. నాణ్యత లోపించకుండా ప్రమాణాలకు అనుగుణంగా ఎరువులను సరఫరా చెయ్యాలని కోరారు.

యోగాంధ్రను విజయవంతం చెయ్యాలి

విశాలాంధ్ర-తాళ్లూరు: మండలంలోని అన్ని సచివాలయాలు, గ్రామాలలో పాఠశాలలో యోగాంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ దార హనుమంత రావు తెలిపారు. పాఠశాలల్లో ఎంఈఓలు సుబ్బయ్య, సుధాకర్ రావు, ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో, సచివాలయాల్లో గ్రామ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొని యోగాంధ్రలో నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చెయ్యాలని కోరారు.

ఆస్తి వివాదంతో ఘర్షణ

విశాలాంధ్ర -తాళ్లూరు: దారం రమణా రెడ్డి ఆయన తమ్ముడు కుమారుడు సురేంద్ర రెడ్డిల మధ్య పొలాల బాగ పంపిణీ వివాదంలో ఘర్షణ జరిగింది. దారం రమణా రెడ్డికి తలకు గాయం కావటంతో దర్శి వైద్యశాలకు తరలించారు. వైద్యశాలను నుంచి అందిన సమాచారం మేరకు బాధితుని కథనం మేరకు నిందుతునిపై తాళ్లూరు ఎస్ఐ మల్లిఖార్జున రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మార్కాపురం ఉపవిద్యాశాఖాధికారిగా శ్రీనివాసులు బాధ్యతలు

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : పొదిలి మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తూ పూర్తి అదనపు భాధ్యతలతో మార్కాపురం డివిజన్ ఉప విద్యా శాఖాధికారిగా శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. మార్కాపురం డివిజన్ విద్యాశాఖ బలోపేతానికి, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ స్థాయిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, వి.శ్రీదేవి, వై.వి సుబ్బారెడ్డి, యం.సుధాకర్, రామాంజనేయరెడ్డి, మార్కాపురం మండల విద్యాశాఖాధికారి రాందాస్ నాయక్, కె.శర్వాణి, బాలుర ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు ఓ.వి.వీరారెడ్డి, సైమన్. రవిశేఖర్..రమేష్ రెడ్డి పండిత పరిషత్ రాష్ట్ర భాధ్యులు రవిచంద్ర తదితరులు వారిని కలిసి అభినందించారు.

విద్యా సామగ్రి అందజేత

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని గన్నవరం ప్రాథమిక పాఠశాలకు టిడిపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి విద్యాసామగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లె బోయిన ప్రసాద్ తో కలసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు విద్యాభివృద్ధి కొరకు దోహదపడటం సంతోషదాయకమని విద్య ద్వారా పేదవారి అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో చందా బాలకాశిరెడ్డి, పాప కోటిరెడ్డి పలువురు గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై ప్రశ్నిస్తే తప్పేంటి

జడ్పీటీసీ రత్నం రాజు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఈ నెల 11న పొదిలిలో జరిగిన పొగాకు రైతులకు మద్దతుగా గిట్టుబాటు ధర కోసం రైతులకు అండగా నిలిచేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఒంగోలు పార్లమెంటు ఇన్చార్జి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సమంజసం అని ముండ్లమూరు జడ్పిటిసి సభ్యుడు తాతపూడి మోజెస్ రత్నం రాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తే వైయస్సార్‌సిపి నాయకులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి అన్యాయంగా ఇరికించడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రజలు రోజురోజుకు వైయస్సార్ సి పి పై అభిమానం పెంచుకుంటున్నారని అన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజల నుంచి వేరు చేయడం ఎవరి తరం కాదన్నారు. ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని తెలిపారు.

ఉన్నత విద్యతో రాణించాలి

విశాలాంధ్ర-సివిఎస్‌పురం : వ్యవసాయ విద్యను అభ్యసించిన విద్యార్థులు డిగ్రీ తరువాత పీజీ కోర్సులు చదివి ఉన్నత స్థాయిలో రాణించాలని కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ అన్నారు. గురువారం రాత్రి కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గౌరవ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముందుగా కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్న గౌడ్ బోధన సిబ్బందితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీన్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసి ఇతర ఉన్నతమైన విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడి అధ్యాపకులకు, చదువుకున్న కళాశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దర్శి అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా..

గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంతో పాటు దరిశి పురపాలక సంఘం అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నామని ఇన్చార్జిగొట్టిపాడు లక్ష్మి అన్నారు. శుక్రవారం అద్దంకి రోడ్ లోని కనకదుర్గమ్మ దేవాలయం వద్ద, పుచ్చల మిట్ట మోటిపల్లి రోడ్లులో లంకోజనపల్లి రోడ్డు పెద్దకాల వద్ద, హైమాస్ లైట్లను ప్రారంభించారు. అనంతరం టిడిపి కార్యాలయం వద్ద అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పదో వార్డులో కాలువ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కోటకు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరిగిందని చెప్పారు. తల్లికి వందనం పథకం పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగిందని అదేవిధంగా రైతు భరోసా కూడా అందజేస్తామని ఆగస్టు నెలలో మహిళకు ఉచిత ప్రయాణ సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల నెరవేర్చటంలో కట్టుబడి పని చేస్తున్నారని గత ప్రభుత్వంలో ఇంటిలో ఎంతమంది చదువుకున్న విద్యార్థులు ఉంటే అందరికీ అమ్మ ఒడి అమౌంట్ ఇస్తామని మోసపూరిత మాటలు చెప్పి అధికారం చేదిక్కించుకున్న తర్వాత ప్రజలను అడ్డంగా మోసగించారని అందుకే వారికి 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య నారపు సెట్టి పాపారావు, ఏఎంసీ చైర్మన్ దారం సుబ్బారావు కృష్ణవేణి, మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు టౌన్ పార్టీ అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న, వార్డు కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కొనకనమిట్లలో ఘనంగా రెవెన్యూ డే

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆవుల సురేష్ ఆధ్వర్యంలో ఆర్వోలు రెవెన్యూ సిబ్బంది రెవెన్యూ దేను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ సురేష్ కేక్ కట్ చేసి సిబ్బందికి తినిపించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు కార్యాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. రెవెన్యూ డే ఏర్పడి కొన్నివేల సంవత్సరాలు కావస్తుందని అప్పటినుంచి ఇప్పటివరకు రెవెన్యూ సేవలు నిరంతరాయంగా కొన సాగుతున్నాయన్నారు. రెవెన్యూ వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కల్పించాలని, సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేంపాటిశ్రీకాంత్ రెడ్డి ముప్వా కాటమరాజు, డిప్యూటీ తాసిల్దార్ అరుణ, ఆర్ఐ శ్రీనివాసులు, సర్వేయర్ రాజశేఖర్, వీఆర్వోలు పి శ్రీనివాసులు రెడ్డి, ఎంఎన్ వి.దిలీప్ కుమార్, జానయ్య రమేష్ గాలి రెడ్డి వి సుబ్బారెడ్డి, రాణా ప్రతాప్ రెడ్డి భాష అమిత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి దర్శిలో సీపీఐ జిల్లా మహాసభలు

కే.కోటేశ్వరరావు పిలుపు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : దర్శి పట్టణంలో నేడు అనగా 21వ తేదీ శనివారం నుంచి ఈ నెల 22 23 తేదీల్లో జరగనున్న సీపీఐ 17వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని మండల సీపీఐ కార్యదర్శి కే.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కొనకనమిట్లలోని గుజ్జుల ఎలమందరెడ్డి స్మారక భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని వ్యవసాయ కార్మిక సంఘాల సభ్యులు కార్మిక సోదరులు సిపిఐ సభ్యులు శాఖల సభ్యులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని కోరారు.

టీడీపీ మండల అధ్యక్షుడిగా మనోజ్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : టీడీపీ నాగులుప్పలపాడు మండల అధ్యక్షుడిగా తేళ్ల మనోజ్ కుమార్ మరోసారి బాధ్యతలు స్వీకరించారు. దివంగత నేత ముప్పవరపు వీరయ్యచౌదరికి అంత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన మనోజ్ గతంలో వీరయ్య మద్దతుతో టీడీపీ మండల అధ్యక్షుడిగా పదవి బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. గత ఎన్నికల్లో టీడీపీలో వర్గపోరు పొడచూపకుండా ఆయన కృషి చేసి విజయ్ కుమార్ విజయానికి దోహదపడ్డారు. ప్రస్తుతం నాగులుప్పలపాడు మండలంలో అన్ని గ్రామాల పార్టీ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉండడం సమర్థవంతుడైన నాయకుడిగా గుర్తింపు ఉండడంతో ఆయనను మరోసారి పార్టీ అధ్యక్షుడుగా ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మండల ముఖ్య నాయకుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మనోజ్ కుమార్ ఎమ్మెల్యేని కలిసి పూలమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండల పరిధిలోని యర్రగొండపాలెం, మిల్లంపల్లి, కొలుకుల 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ల ఫిడర్ పరిధిలో మరమ్మత్తులు, విద్యుత్ లైన్ లకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగింపు పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు యర్రగొండపాలెం విద్యుత్ శాఖ ఏఈ టి.అల్లూరయ్య తెలిపారు. ముఖ్యంగా మిల్లంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోగల మిల్లంపల్లి, మెట్టబోడు, మురారిపల్లి, పంది వానిపల్లి,యర్రగొండపాలెం టౌన్, యర్రగొండపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని యర్రగొండపాలెం, బోయలపల్లి, నరసాయపాలెం, చెర్లో తండా, పందివానిపల్లి గ్రామాలతో పాటు కొలుకుల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని కొలుకుల 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ల ఫిడర్ పరిధిలో, వీరభద్రాపురం, గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగుతుందన్నారు. కావున ఆయా గ్రామాల ప్రజలు, రైతులు విద్యుత్ సరఫరాలో జరుగుతున్న అంతరాయాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేసుకొని విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని ఆయన కోరారు.

సోలార్‌తో విద్యుత్ పొదుపు చేయండి

జిల్లా ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : తమ ఇంటి పైకప్పు పైనే సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకొని ఇంటికి సరిపడా విద్యుత్‌ను వాడుకోవచ్చు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందని ప్రకాశం జిల్లా ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానిక అనిల్ గార్డెన్స్‌లో ఏఈ జిలాని అధ్యక్షతన సమావేశం సోలార్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఎస్ఇఇ కొత్తిమీర సుబ్బారావు, ఈఈ డి.ఉమాకాంత్ హాజరయ్యారు. కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యుత్ బిల్లుకు భయపడి కొన్ని రకాల వస్తువులను వాడాలంటేనే ఆలోచనలో పడతారు మనలో చాలా మంది. అయితే, ఇంటి పైనే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకొని తగినంత కరెంట్‌ను ఉత్పత్తి చేసుకునేందుకు కేంద్రం ఓ ప్రత్యేక పథకం ప్రవేశపెట్టింది. అంతేకాదు, ఎక్కువైన విద్యుత్తును విక్రయించుకొని ఆదాయం కూడా పొందవచ్చు. ఈ పథకం పేరు 'ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన. ఈ పథకం కింద ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. దీని ద్వారా విద్యుత్ బిల్లుల భారం నుంచి విముక్తి పొందడమే కాకుండా, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను ప్రభుత్వానికి విక్రయించి డబ్బు సంపాదించ వచ్చునని తెలియజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్క లైన్మెన్ తప్పకుండా రెండు సోలార్ ప్యానెల్లను వినియోగదారుల నుండి ఏర్పాటు చేయాలి. అంతేకాకుండా ప్రమాదకరంగా ఉన్న లైన్లో, ట్రాన్స్‌ఫర్ వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర- అద్దంకి : ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న పనులలో నిర్లక్ష్యం వహించవద్దని డ్వామా పీడీ విజయలక్ష్మి సిబ్బందికి సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ంలో శు క్రవారం ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ వేదిక కార్య క్రమం జరిగింది.ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఉపాధి కూలీలకు జాబు కార్డుల జారీ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. గ్రామా లలో జరుగుతున్న పనులకు సంబం ధించి వారానికి ఒకసారి సమీక్ష చేపట్టాలన్నారు. మండలంలో 26 గ్రామపంచాయతీలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి పనులపై రికార్డులనుతనిఖీ నిర్వహిం చారు. పనులు కోసం వచ్చిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలన్నారు. హాజరు రిజిస్టర్,కొలతలు ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లింపులు సంబంధించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య, ఏపీఓ కోటేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా కన్వీనర్ సింగం వాణిశ్రీ

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ బాపట్ల జిల్లా కన్వీనర్ సింగం వాణిశ్రీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం రేపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి వారి కార్యాలయంలో సిడిపిఓ ఎం.సుచిత్రకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడీల వివిధ సంక్షేమ పథకాల సమస్యలపై వినతి పత్రాన్ని ఆమెకు అందజేశారు.ఈ సందర్భంగా వాణిశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగి అనే పదం తొలగించాలని కోరుతూ జూన్ 23 తేదీ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు వాణిశ్రీ అంగన్వాడీలకు పిలుపుని చ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం ఇచ్చినా దానిలో అంగన్వాడీలకు ఇవ్వకుండా మోసం చేసిందనీ,ఎన్నికలకు ముందు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్‌కి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చి గతంలో పిల్లలు చదువుకి సంబంధించిన అమ్మఒడి అమలు అయనది, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆదాయ నిబంధనలు పెట్టి సంక్షేమ పథకాలునీ దూరంచేయటం ఎలా సమాజసం అన్నారు.ఈ నిబంధనలు వల్ల కనీసం వితంతు పెన్షన్స్,రేషన్ కార్డ్స్,ఇళ్ల స్థలాలు,రైతు సుఖీభవ,మత్స కార భరోసా లాంటి మొదలైన సంక్షేమ పథకాలుకి అర్హులు కాకుండా ఉండే విధంగా ప్రభుత్వఉద్యోగి అనే పదం తొలగించాలని కోరుతూ జూన్ 23 జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే ధర్నాలో వర్కర్స్ అందరు పాల్గొంటున్నామని ప్రభుత్వం స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్,హెల్పర్స్ అసోసియేషన్,ఏఐటీయూసీ నాయకులు పడమటి బిక్షాలు,ఎస్ కే.బాజీ,వి.నాగమల్లి,బి.జ్యోతి,డి.హేమలత,సిహెచ్ పద్మ,జీ పాప,డి.విజయలక్ష్మి,వై.శారద తదితరులు పాల్గొన్నారు.

గూడవల్లి ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తులు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : టిఆర్‌సి ప్రభుత్వ ఐటిఐ గూడవల్లిలో 2025-26 విద్యా సంవత్సరమునకు మిగిలి ఉన్న సీట్ల కొరకు రెండవ దఫా ప్రవేశమునకు రెండు సంవ త్సరముల కోర్సులు ఎలక్ట్రికల్, ఫిట్టర్, మోటర్ మెకానిక్, డ్రాఫ్ట్ మాన్ సివిల్ ఒక సంవత్సరం కోర్సు మెకానిక్ డీజిల్ సీట్లకు దరఖాస్తులను ఐటిఐ ఏపీ. జిఓవి ఐ ఎన్ వెబ్సైట్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఈనెల 19 తేదీ నుండి జూలై 15వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అడ్మిషన్లు పదవ తరగతి పాస్ మార్కులు ఆధారంగా మెరిట్ రిజర్వేషన్ ప్రాతి పదికన సీట్లు కేటాయించబడతాయన్నారు. ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 10వ తరగతి మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రము, టిసి, ఆధార్‌కార్డ్, ఫోటో, మెయిల్ ఐడి, పర్మినెంట్ సెల్ నెంబర్‌తో టిఆర్సి ప్రభుత్వ ఐటిఐ గూడవల్లిలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో పరిశీలన చేయించుకోవాలన్నారు. వివరాల కోసం 7702400570, 9398650408, 9491185900 నంబ ర్లను సంప్రదించాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 21 ఉద యం 10 గంటలకు కళాశాలలో అడ్మిషన్లు నిర్వహించ బడతాయని ప్రిన్సిపాల్ ఆర్.శ్యాంప్రసాద్ తెలిపారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-సంతమాగులూరు : మండల ంలోని గురిజేపల్లిలో సర్పంచ్ దమ్ము వెంకట రమణ, శ్రీను, సెక్రటరీ మోహన్ చంద్ ఆధ్వర్య ంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామం లోని సైడు కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, వీధులు, ఇంటి నివాస ప్రాంతాల్లోని చెత్తాచెదా రాన్ని గ్రీన్ అంబాసిడర్లతో తొలగించారు. అలాగే ప్రధాన రహదారి వెంట ఉన్న మురుగు కాలువల్లో పూడికతీత, పిచ్చిమొక్కలు తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఇళ్లలోని వ్యర్థాలను చెత్త బుట్టలో వేసి, పారిశుద్ధ్య కార్మికులు వచ్చిన సమయంలో చెత్త సేకరణ రిక్షాలలో మాత్రమే వేయాలని సూచించారు. ఎవ రైనా వీధుల వెంట పడవేస్తే అపరాధ రుసుం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చ రించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని చెప్పారు. స్వచ్ఛాంధ్రకు ప్రతిఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

విజయవంతంగా ముగిసిన యోగాంధ్ర

విశాలాంధ్ర-పర్చూరు : మండలంలోని ఉప్పుటూరి లోగల బోదవాడ కోల్డ్ స్టోరేజ్ వద్ద నిర్మాణంలో ఉన్న హైవేపై యోగా మాస్టర్ ట్రైనర్, మం డల పర్యవేక్షణ అధికారి, ఉప్పు టూరి హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ పర్యవేక్షణలో గ్రామస్తులు,అధికారుల సహాయ సహ కారాలతో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించ బడ్డాయి. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, రెవిన్యూ సిబ్బంది,వెలుగు సిబ్బంది, ఉప్పుటూరి పంచాయతీ సిబ్బంది,ఉప్పుటూరి జడ్పీ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉప్పుటూరి పురప్రజలు తదితరులు పాల్గొ న్నారు. సాధారణ యోగ క్రమం 2025 ఆరోగ్య సూత్రాలను పునికి పుచ్చు కున్నారు. ఎంఈఓ-2 పి.వెంకట్రామయ్య మాట్లాడుతూ డాక్టర్ దాసరి చంద్ర శేఖర్ పర్చూరు మండలంలోని 2000 మంది విద్యార్థినీ విద్యార్థులకు యోగపై చక్కని అవగాహన అందించారని అభినందిస్తూ, ప్రశంస పత్రాన్ని,గొప్ప యోగా గురువు అని అవార్డుని అందజేశారు.ఈ కార్యక్రమంలో మొత్తం 300 మంది పాల్గొని యోగా యొక్క విశిష్టతను తెలియజేశారు.

తిరుమలలో ఎమ్మెల్యే ఏలూరి

విశాలాంధ్ర - పర్చూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహ చర చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యతో కలిసి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.పొగాకు రైతుల సమస్య తీరాలని, రైతులకు మంచి జరగాలని, ఆ కుటుంబాలు ఎల్లవేళలా ఆనం దంగా ఉండాలని పాడిపంటలు సుఖశాంతులతో వర్ధిల్లాలని, ప్రజా సంక్షే మానికి అభివృద్ధికి ప్రభుత్వానికి తిరుమల వెంకటేశ్వరుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్త

విశాలాంధ్ర-చెరుకుపల్లి : ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదల వుతున్నందున మండల రైతులందరికీ విత్తనాల కొనుగోలులో పాటించవలసిన జాగ్రత్త లను మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ వివరించారు. విత్తనాలను ఎల్లప్పుడూ అధికృత డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు ఉన్న సంచులు సరైన ధ్రువీకరణ పత్రంతో ఉంటేనే కొనుగోలు చేయాలన్నారు. విత్తన సంచులపై విత్తన రకం, ల్యాబ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలు సరిచూసుకోవాల న్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన తర్వాత అధికృత డీలర్ నుండి బిల్లుపై సంతకం తీసుకోవాలన్నారు. తరువాత విత్తన మొలక శాతాన్ని పరీక్షించుకున్న తర్వాతే విత్తుకోవాలన్నారు. పంట కోతకు వచ్చేంతవరకు రైతు తప్పకుండా విత్తనాల కొను గోలు రసీదు, విత్తనాల సంచి, ధ్రువీకరణ పత్రము జాగ్రత్తగా ఉంచుకోవాలన్నారు. విత్తనం కొనుగోలు చేసేట ప్పుడు విత్తన రకం,భౌతిక స్వచ్ఛత, మొలకెత్తే స్వభావం, జన్యుపర నాణ్యత లేబుల్ మీద సరిచూసు కోవాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ శాఖ ద్వారా వరి రకాలు బిపిటి 5204, హెచ్‌టియు 1224, ఎంటియు 1061, కేఎన్ఎం 1638, ఎన్ఎల్ ఆర్ 34449 రకాలు కేజీకి ఐదు రూపాయలు సబ్సిడీపై రైతులకు అందు బాటులో ఉన్నాయన్నారు. కావలసిన రైతులు తమ గ్రామా లలోని రైతు సేవా కేంద్రాలను రిజిస్ట్రేషన్ చేయించుకొని విత్తనాలను పొందాలని కోరారు.

కేసుల పరిష్కారానికి చొరవ చూపాలి

విశాలాంధ్ర - రేపల్లె : జూలై 5న జరిగే జాతీయ లోక్ అదా లత్‌లో రాజీ పడదగిన కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీసు అధికారులు చొరవ చూపాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌పి డి.వెన్నెల అన్నారు. స్థానిక కోర్టు హాల్లో రేపల్లె సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులతో సీనియర్ సివిల్ జడ్జి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల మాట్లాడుతూ క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్ వంటి కేసులతో పాటు బ్యాంకు లావాదేవీలు, భార్యాభర్తల మధ్య వివాదాలు, బిఎస్ఎన్ఎల్, ఆయా జాతీయ బ్యాంకు లలలో పెండింగ్లో ఉన్న పరిష్కారం కానీ రాజీ పడదగిన కేసులను పరి ష్కరించే విధంగా అధికారులు సహకరించాలన్నారు.ఈ సమావేశ ంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వి.దేవి సాయి శ్రావణి, అడిష నల్ జూనియర్ సివిల్ జడ్జి గీతా భార్గవి, రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, పట్టణ ఎస్సై రాజశేఖర్, రేపల్లె, నగరం, నిజాం పట్నం, చెరుకు పల్లి, భట్టిప్రోలు, అడవులదీవి,సోడాయిపాలెం పోలీస్ స్టేషన్లో ఎస్సైలు, ఎక్సైజ్ ఎస్సై రాజశ్రీ, నగరం ఎక్సైజ్ సీఐ ఎం శ్రీరాం ప్రసాద్, కోర్టు కాని స్టేబుల్స్, రేపల్లె బార్ అసోసియేషన్ అధ్యక్షులు గరికపాటి వెంకట గిరిధర్, కార్యదర్శి ఉప్పాల శ్రీనివాసరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సైగా జీవి చౌదరి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-పర్చూరు : పర్చూరు ఎస్సైగా జీవి చౌదరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శాంతి భద్రతలు, ట్రాఫిక్‌పై దృష్టి సారిస్తానని ఎస్సై తెలిపారు. ఇప్పటి వరకు ఎస్సైగా ఉన్న మాల్యాద్రి బదిలీ అయ్యారు. ఎస్సై జీవి చౌదరికి ఏఎస్సై సురేష్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

రథం..ఎండోమెంట్ బోర్డుకు అప్పగింత

విశాలాంధ్ర-యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో గ్రామస్తులు సహాయ సహకారాలతో తయారు చేయించిన రథమును ఎండోమెంట్ ఈవో జివిఎల్ కుమార్‌కు అధికారికంగా అప్పగించారు.రూ.70 లక్షల రూపాయల నిధులతో దాత రాటకొండ కోటేశ్వరరావు,గ్రామస్తుల సహాయ సహకారాలతో ఈ రథమును తయారు చేయించారు. గ్రామం లోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవస్థానం లోని స్వామి వారి ఉత్సవాలలో ఊరేగింపు కార్యక్రమాలకు రథమును ఉపయోగిస్తారు. ఇప్పటి వరకు రథం గ్రామస్తుల ఆధీనంలో ఉండగా, గ్రామస్తులు అధికారులకు అప్పగించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు భావనాచార్యులు, గ్రామస్తులు రాటకొండ హనుమంతరావు, వరద బాబు, దరువూరి వీరయ్య చౌదరి, గుమ్మడి సుధీర్, బత్తుల ఆంజనేయ ప్రసాదు, గన్నమనేని లింగారావు,జెట్టి బ్రహ్మయ్య, బత్తుల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు ఏడాది

విశాలాంధ్ర-చీరాల రూరల్ : చీరాల నియోజకవర్గ శాసన సభ్యునిగా మద్దులూరి మాల కొండయ్య విజయం సాధించి శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసి ఇప్పటికీ ఏడాది పూర్తైంది. ఈ సంవత్సరంలో ఎన్నో ప్రజోప యోగ పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజల మన్ననలు అందుకు న్నారు. మండలంలోని ఈపురుపాలెం గ్రామ పంచాయితీ పరిధిలో గంజాయి సేవించిన వారితో హత్యాచారానికి గురి అయిన పి. సుచరిత కుటుంబాన్ని హోం మంత్రి అనితతో కలిసి పరామర్శిం చి, ప్రభుత్వసాయం అందేలా చర్యలు చేపట్టారు. రోడ్డుపై జరిగిన హత్య, స్వల్ప వివాదంలో నిందితులు వెంటనే అరెస్టు అయ్యేలా అధికారులను ఆదేశం చేశారు. సముద్రతీరంలో స్నానాలు చేయడానికి వచ్చిన పర్యాటకులు మృత్యు వాత పడుతుండటంతో కొన్ని రోజులు తీరాన్ని మూసి రిసార్టు వారితో కలిసి ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయడంతో ప్రమాదాలు నివారించారు. రహదారి మరమ్మత్తులు పూర్తి చేసి వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చూశారు. కేంద్రప్రభుత్వం చేత చీరాల ఏరియా ఆసు పత్రికి నిధులు మంజూరు చేయించి అత్యాధునిక సౌకర్యాలు అమరేలా కృషి చేస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతు న్నవారికి సీఎం ఆర్ ఎఫ్ నుండి ఆర్థిక సాయం అందేలా చర్యలు చేపట్టారు. చేనేత సమస్యలు పరిష్కరించడానికి చీరాల కుప్పడం చీరలకు జాతీయ స్థాయి లో గుర్తింపు రావడానికి కృషి చేశారు. నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.160 కోట్లు మంజూరు చేయించారు. వైసీపీ పాలనలో చీరాల నియోజకవర్గ టీడీపీ సమన్వయ కర్తగా చీరాలలో ప్రవేశిం చడానికి ఇబ్బందులు పడినప్పటికీ, ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం సాగించి,ఉద్దండులు అనుకునే వారికి ఎన్నికలలో తన ప్రతిభ చూపించి ఇరవై వేలు పైచిలుకు ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. కూటమిలో భాగస్వా ములైన జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి సాగుతూ ప్రతి కార్యక్రమంలోనూ వారిని భాగస్వాములు చేస్తున్నారు.తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తూ, ప్రజల నుండి వచ్చే వినతుల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.తండ్రి నిర్వహిస్తున్న కార్యకలాపాలకు చేదోడు, వాదోడుగా ఉంటూ తనయులు గౌరీ అమర్‌నాథ్, టీడీపీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మహేంద్రనాథ్‌లు వ్యవహరిస్తున్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన యోగాంధ్ర

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : గత రెండు రోజులుగా బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న యోగాంధ్ర ముగింపు కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. కేర్ యోగా న్యాచురోపతి మెడికల్ కాలేజ్, పిట్టలవారిపాలెం అనుసంధానంతో జరిగిన శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా బాపట్ల ఎడ్యు కేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ యోగ పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి సంపదని యోగా ద్వారా శారీరిక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించ వచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు కొంత సమయం యోగాసనాలకు కేటాయిస్తే ఒత్తిడి నుండి అధికమించవచ్చు నని తెలిపారు. సెక్రటరీ మానం నాగేశ్వరావు మాట్లాడుతూ యోగా సాధనతో శరీర దృఢత్వంతో పాటు మానసిక ఆనందాన్ని పెంపొందించవచ్చునని దానివలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పారేపల్లి చంద్రశేఖర్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమాదేవి,కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి.నిరంజన్ బాబు,కేర్ యోగ న్యాచురోపతి మెడికల్ కాలేజ్ సభ్యులు డాక్టర్ సుచరిత, నాగేశ్వరరావు యోగ బోధకులు కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కే రాజేంద్ర,వై.శృతి, ఫిజికల్ డైరెక్టర్ మల్లికార్జునరావు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు బాపట్ల జిల్లా రేపల్లె మండలం పోటుమెరక గ్రామ కాపురస్తులు **ఉప్పాల సుబ్బారావు గారి కుమారుడు ఉప్పాల హనుమంతరావుకు** పోటుమెరక గ్రామంలో **య. 3-60ట్లు** సేరి మాగాణి భూమి కలదు. యీ ఆస్తికి సంబంధించి నా తండ్రిగారైన ఉప్పాల సుబ్బారావుగారి పేరున శ్రీరేపల్లె సబ్ రిజిస్ట్రర్ వారి కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం. **2731/1960, 826/1963, 2827/1961, 3397/1956, 289/1995, 4010/1997**ర్లు గల దస్తావేజులను **నెం.3874/2008రును** మరియు నా పేరున **ఖాతా నెం. 2901రు** గల పోటుమెరక గ్రామానికి చెందిన భూమి తాలూకు ఈ - పట్టాదారు పాసు పుస్తకములను తీసుకొని నా యొక్క ద్విచక్రవాహనంపై పోటుమెరక గ్రామము నుండి రేపల్లెకు వచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా, దారి మధ్యలో ఎక్కడో జారిపోయినది. అంతటా వెతికియున్నాను. కనిపించి యుండలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నెంబర్ **9963639836** కు ఫోన్ చేసి సంప్రదించగలరు.

ఘనంగా రెవెన్యూ దినోత్సవం

విశాలాంధ్ర-కొరిశపాడు : మండలంలో శుక్రవారం తహసీల్దార్ జివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవాన్ని జరిపారు.అత్యంత పారదర్శకంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి,ప్రజా సమస్యలను భూ సమస్యలను పరిష్కరించుకోవాలనీ కొరిశపాడు జివి సుబ్బారెడ్డి అన్నారు. అందుకే రెవెన్యూ దినోత్సవం అందరికీ గుర్తుండేలా చేసుకోవాలన్నారు. సిబ్బందితో ప్రతిజ్ఞ కూడా చేయించారు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర-జె పంగులూరు : మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శుక్రవారం తహసీల్దార్ పోపూరి సింగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులచేత రెవెన్యూ డే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెవెన్యూ చరిత్ర 1600 సంవత్సరాల నుంచి ఉన్నదని ఎంతో ఘన చరిత్ర కలిగిన రెవెన్యూ వ్యవస్థలో అన్నమాచార్యులుగా పేరొంది అన్నారు.కంచర్ల గోపన్న, గోల్కొండ నవాబు సంస్థానంలో పాల్వంచ పరగణాలో తహసీల్దార్‌గా పనిచేసి ఘన కీర్తి పొందేడని అలాగే రెవెన్యూ సిబ్బంది ప్రజలకు చేరువగా ఉండి ఓర్పు సహనంతో నీతి నిజాయితీలతో మానవతా దృక్పథంతో చట్టప్రకారం విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని మన్ననలను పొందాలని ప్రజా సేవలో నిత్యం నిమగ్నమై ఉండాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది విఆర్ఓలు, గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అద్దంకి : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.తహసిల్దార్ శ్రీచరణ్ రెవిన్యూ దినోత్సవ కేకును కట్ చేసి సిబ్బందికి పంచి పెట్టారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ప్రజలకు చేరువుగా ఉండి ఓర్పు సహనంతో నీతి నిజాయితీలతో మానవతా దృక్పథంతో చట్టప్రకారం విధులు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని మన్ననలను పొందాలన్నారు. ఉద్యోగులు తమ విధులు బాధ్యతగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఆర్ఐ శంకర్ వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వీఆర్వోలుగా ప్రజలకు సేవలు అందించి పదవీ విరమణ అనంతరం కూడా ప్రజలకు రెవెన్యూ సేవలపై అవగాహన కల్పిస్తున్న రావూరి ఆంజనేయులు, రత్నరావు నేటి విఆర్వోలకు ఆదర్శమని తహసీల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. రెవెన్యూ దినోత్సవం పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో మాజీ విఆర్వోలకు సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది కార్యాలయానికి వచ్చే ప్రజలపై మర్యాదగా వ్యవహరిస్తూ వారి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తేనే రెవెన్యూ సిబ్బంది విధులు సులభతరం అవుతాయని ఆమె అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వీఆర్వోలకు సూచించారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-యద్దనపూడి : స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ దినోత్సవాన్ని కార్యక్రమాన్ని తహసీల్దార్ కే.రవికుమార్ ఘనంగా నిర్వహించారు.రెవిన్యూ దినోత్సవ కేకును కట్ చేసి సిబ్బందికి పంచిపెట్టారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బంది ప్రజలకు చేరువుగా ఉండి ఓర్పు సహనంతో నీతి నిజాయితీలతో మానవతా దృక్పథంతో చట్టప్రకారం విధులు నిర్వహించి, ప్రజల అభిమానాన్ని మన్ననలను పొందాలన్నారు.అనంతరం ఉద్యోగులు తమ విధులు బాధ్యతగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. డిప్యూటీ తహసిల్దార్ విష్ణు, వీఆర్వోలు సత్యనారాయణ, వీఆర్ఏలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిన్నగంజాం : రెవెన్యూ డే సందర్భంగా చినగంజాం మండల తహసీల్దార్ జీవి గుంట ప్రభాకరరావు తన సిబ్బందితో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.రెవెన్యూ సిబ్బంది, విఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శుల చేత రెవిన్యూ డే ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మనదేశంలో రెవెన్యూ వ్యవస్థకు ఎంతో ఘన చరిత్ర ఉందని నిత్యం ప్రజలతో మమేకమై పనిచేసే వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థ అనీ,ప్రకృతి వైపరీత్యాలు,అత్యవసరాల సమయంలో ప్రజలకు సేవలు అందించేది రెవెన్యూ వ్యవస్థనే అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,సర్వేయర్లు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, విఆర్ఓలు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

యోగాంధ్రా జయప్రదానికి పిలుపు

విశాలాంధ్ర - సంతమాగులూరు : ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగా ంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సంతమాగు లూరు మండల తహశీల్దార్ రవిబాబు, ఎంపీడీవో జ్యోతిర్మయి శుక్రవారం వేరువేరు ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మీ దగ్గరలోని పంచాయతీ ఆఫీసులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లల్లో నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా సమ్మేళనంలో పాల్గొని, యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు.

డివిఆర్ సైనిక పాఠశాలను కలెక్టర్ పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల : ఇంకొల్లులో ఏర్పాటు చేసిన డాక్టర్ డివిఆర్ సైనిక పాఠశాలను జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి పరిశీలించారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభం కానున్న పాఠశాలను ఆయన శుక్రవారం పరిశీలించారు.ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామంలో కలెక్టర్ పర్యటించారు.ఒకటి నుంచి పదో తరగతి వరకు విద్యా బోధన నిర్వహించే సంబంధిత సదరు పాఠశాల భవన సముదాయాన్ని ఆయన పరిశీలించారు.8 ఎకరాలలో నిర్మించిన ఆ పాఠశాల తరగతి గదులు,వసతి గృహం సదుపాయాలపై ఆరా తీశారు.పాఠశాల నిర్వహణకు ప్రభుత్వ అనుమతులపై వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.72 గదులతో నిర్మించిన భవన సముదాయం నాణ్యతా ప్రమాణాలపై ఆరా తీశారు.విద్యాశాఖ మంత్రి కార్యక్రమం ఖరారు కాగానే ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, డీఈవో పురుషోత్తం, తహసీల్దార్ ఏవిఎస్ శ్రీనివాస్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో అర్జీలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.మొత్తం 120 అర్జీలు రాగా ఇంటిస్థలాల కోసం 72 అర్జీలు, పింఛన్ల కోసం 38 అర్జీలు, ఇతరములు 10 అర్జీలు వచ్చాయి.వాటిని సంబం ధిత అధికారులకు పంపి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్‌రావు, టీడీపీ మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : నేడు దర్శిలో జరుగు జిల్లా మహాసభలలో పాల్గొని జయప్రదం చేయాలనీ సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సీపీఐ మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ దర్శిలో జిల్లా మహాసభలను జయ ప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి అవసరమన్నారు. ఈ జిల్లా మహా సభల్లో ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత సంజీవని అయినా పూలసుబ్బయ్య వెలు గొండ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కృషి చేసేలా తీర్మానం చేస్తామన్నారు. నిర్వాసితులకు పక్క గృహాలు, రావలసిన ప్యాకేజీలు వెంటనే చెల్లించే విధంగా తీర్మానం చేస్తామన్నారు. సాగర కల్వపై వున్నా ప్రధాన బ్రిడ్జి, వైపాలెం నుండి త్రిపురాంతకం వేళ్లే రహదారిపై తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. నాగార్జునసాగర్ కాలువ చివరి భూములకు నీళ్లు అందించే విధంగా కృషి చేస్తామన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు పై కొట్టుకు పోయిన గేట్లను నిర్మించేలా కృషి చేస్తామని తీర్మానం చేయడం జరుగుతుందన్నారు. నాయకులు కార్యకర్తలు, సాను భూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాలరామయ్య, సీనియర్ నాయకులు పవన్ కుమార్ పాల్గొన్నారు.

అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో భూ సమస్యలతో పాటు వివిధ సర్టిఫికెట్స్ కొరకు వచ్చే అర్జీపై రెవెన్యూ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరం పరిష్కరించి రెవెన్యూ శాఖకు మంచిపేరు తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, రెవెన్యూ అధికారులకు సూచించారు. శుక్ర వారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో జరిగిన రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించి, రెవెన్యూ అధికారులతో కలసి కేక్‌ను కట్ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు, సిబ్బందికి రెవెన్యూ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, రెవెన్యూ శాఖకు పనిఅప్పగిస్తే పని అయిపోతుందని, ఎలా చేయాలని చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు రెవెన్యూ శాఖ ఇతర శాఖలకు ఆదర్శంగా ఉందని,రాసున్న రోజుల్లో కుడా ఇతర శాఖలకు రెవెన్యూ శాఖ ఆదర్శంగా నిలవాలన్నారు. వివిధ భూ సమస్యలపై, సర్టిఫికెట్స్ కొరకు పేద ప్రజలు రెవెన్యూ కార్యాలయాలకు అర్జీలతో వస్తుంటారని, క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులు వారి సమ స్యలను సావదానంగా విని సత్వరం పరిష్కరించేలా రెవెన్యూ అధికా రులు పనిచేసినప్పుడే ప్రజల్లో రెవెన్యూ శాఖపై నమ్మకం ఏర్పడు తుందన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కు సంబంధించి బుక్స్, రికార్డ్స్‌తో ఏర్పాటు చేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. తొలుత రెవెన్యూ దినోత్సవాన్ని పురస్కరించుకొని మినీ స్టేడియం నుండి ఏర్పాటు చేసిన ర్యాలీ ని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మినీ స్టేడియం నుండి కలెక్టరేట్ వరకు కొనసాగింది. రెవెన్యూ దినోత్సవ వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, పార్థసారథి, పలువురు రెవెన్యూ అధికారులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని రెవెన్యూ శాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీబీ ముక్తభారత్

విశాలాంధ్ర- చీమకుర్తి : టీబీ ముక్తభారత్ కార్యక్రమంలో టీబీ వ్యాధిని దూరం చేయవచ్చని జిల్లా టిబి నివారణ అధికారి డాక్టర్ శ్రీవాణి తెలియపరిచారు. శుక్రవారం చీమకుర్తి మండలం లోని పాటిమీద పాలెం గ్రామంలో టీబీ ముక్తభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 100 రోజులు కార్యక్రమంలో భాగంగా గ్రామంలో టీవీ పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. గ్రామంలోని అందరూ కళ్లె పరీక్షలు, ఎక్రే ద్వారా మనం నిర్ధారించుకోవచ్చని,టీబీ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన కల్పించామని స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ కమలామేడం, డాక్టర్ సందీప్, డాక్టర్ నవీన్, డాక్టర్ అప్సర్, తదితరులు పాల్గొని ప్రసంగించారు. క్రమ పద్ధతిలో వాడే విధానం గురించి వివరించారు. గ్రామంలో 68 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్సి ఏఎన్ఎం కృష్ణకుమారి,ఆశ కే సుజాత ఎంఎల్పిహెచ్పి ఎం. శ్రావణి,టీబీ ఎలక్టర్ సుబ్బారావు, సునీల్, టీబీ సూపర్వైజర్ పరశురాం పాల్గొన్నారు.

ఎల్‌పీఎంలను సరిచేసుకోవాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని భూములకు సంబంధించి రీ సర్వే జరిగిన రెవెన్యూ గ్రామాలలో జాయింట్ ఎల్‌పిఎం నెంబర్ల వల్ల చాలా మంది మహిళలు తల్లికి వందనం పథకం లబ్ది కోల్పోతున్నారని ఎక్కువ భూమి ఉన్నట్లు చూపిస్తుంది కావున జాయింట్ ఎల్ పి ఎం నెంబర్లు ఉన్న వాళ్ళు ఈ నెల 30వ తేది లోపు మీ యొక్క హక్కు పత్రాలు తెచ్చుకొని సింగల్ ఎల్ పి ఎం నెంబరును సబ్ డివిజన్‌లో నమోదు చేయించుకోవాలని తహాశీల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

మందుబాబులకు షాక్

విశాలాంధ్ర- కొమరోలు : ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికీ గిద్దలూరు కోర్టు శుక్రవారం ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానాతో పాటు 5 రోజులు జైలు శిక్ష విధించింది. రూ.10 వేలు జరిమానా చెల్లించని యెడల వారికి మరో 15 రోజులు అదనంగా జైలు శిక్ష అనుభ వించాలని న్యాయమూర్తి కె. భరత్ చంద్ర తీర్పు ఇచ్చారు. మద్యం తాగి వాహనం నడిపితే కఠినచర్యలు తప్పవని ఎస్సై నాగరాజు ప్రజలను హెచ్చరించారు.

యోగా ప్రతి మనిషి జీవితంలో భాగం కావాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు: యోగ వలన మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం వస్తుందని బీజేపీ మండలం అధ్యక్షులు పొద అపర్ణ తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్స వంలో భాగంగా, భారతీయ జనతా పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావు సూచనల తో శుక్రవారం మండలంలోని రాపర్ల, మెట్టువారిపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలోని 300 మంది కార్మికులకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో టీగ్రా, శ్రీనివాసరావు, ఉపాధికూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

మాగుంటకు యువగళం

పుస్తకం అందజేసిన లోకేష్

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా యువతను భాగస్వా మ్యం చేస్తూ 226 రోజుల పాటు 3,312 కి.మీల మేర చేపట్టిన పాద యాత్రలో ఎదురైన అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డికి రాష్ట్ర విద్యా శాఖా మాత్యులు నారా లోకేష్ అందజేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ కే వెంకటేశ్వర్రావు శుక్రవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో రీ సర్వే పూర్తి కాబడిన గ్రామముల యందు జాయింట్ పట్టాదారు లుగా నమోదు కాబడియున్న రైతులు, ప్రభుత్వ సంక్షేమ పథకంలు అయిన "అన్నదాత" సుఖీభవ", "తల్లికి వందనం" మొదలైన పథకములను పొందు టలో ఎదురు కొనుచున్న ఇబ్బందులు తొలగించుటకుగాను ప్రభుత్వం ప్రత్యేక సబ్ డివిజన్ డ్రైవ్ను చేపట్టినది. దీనికి గాను రెవెన్యూ డిపార్ట్మెంట్ సబ్ డివిజన్ సేవ కొరకు నిర్ధారించిన రూ.500 రుసుముకు మినహాయింపు ఇచ్చి కేవలము నామ మాత్రపు ధరఖాస్తు రుసుము రూ. 50 సంబందిత గ్రామ సచివాలయములలో చెల్లించిన యెడల జాయింట్ పట్టాదారుల భూములను ఉచితంగా సబ్ డివిజన్ చేయబడును. ఈ ఉచిత సేవ సదావ కాశము ఈ జూన్ మాసం 30వ తేదీలోపు దరఖాస్తు చేసుకొన్ని అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-తాళ్లూరు: మండల సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం పది గంటలకు తాళ్లూరు మండల ప్రజా పరిషత్ సమావేశపు మందిరంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు అధ్యక్షతన జరుగునని ఎంపీడీఓ దార హనుమంత రావు తెలిపారు. సమావేశానికి జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచిలు హాజరై తమ పరధిలోని సమస్యలపై చర్చిస్తారని చెప్పారు. అధికారులు పూర్తి స్థాయి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ ఒక ప్రకటనలో కోరారు.

'యోగా'తో ఆరోగ్య భద్రత

విశాలాంధ్ర-వెలిగండ్ల : వెలిగండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో మండల పరి షత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా పాల్గొని మాట్లాడుతూ యోగా వలన ఏకాగ్రత, మానసిక, శారీరక దృఢత్వాన్ని కలిగి ఉంటారని ఆయన అన్నారు. గురువారం వెలిగండ్ల జిల్లా పరిషత్ హై స్కూల్లో యోగాంధ్ర కార్యక్రమంలో బాగంగా యోగా సాధన చేశారు. వ్యాయామ యోగాలో మెళకువలను విద్యార్థులకు నేర్పించారు. మండల విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాదిగ మహా మేళా సభను జయప్రదం చేయండి



విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి మండల కేంద్రంలో మాదిగ మహామేళా కరపత్రం ఆవిష్కరణ చేసిన అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రావినూతల కోటి మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో ఎస్సీ వర్గీకరణ సాధించుకొని ఆ ఫలాలను అన్ని ఉపకులాల వారికి అందించడంతోపాటు ఈ సమాజానికి ఒక ఉద్యమ స్ఫూర్తి ఇచ్చిన ఏకైక ఉద్యమ సంస్థ ఎమ్మార్పీఎస్ అని తెలిపారు. జులై ఏడున ఎమ్మార్పీఎస్ 31 వ ఆయుర్భావ దినోత్సవం సందర్భంగా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వంలో ఒంగోలులోని మున్సిపల్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందని వర్గీకరణ చేసిన రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్ కార్యాచరణ రూపొందించే విధంగా నిర్ణయాలు తీసుకునేందుకు అధిక సంఖ్యలో మాదిగలందరూ కూడా సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ నిదురిమలై జైరాజ్ మాదిగ, జిల్లా కార్యదర్శి బక్కరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి జనరాజు పల్లి బాలరాజు మాదిగ, చిన్న మాదిగ, రత్నం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 21 । జూన్ । 2025

నేడు సీపీఐ బాపట్ల జిల్లా రెండవ ఆహ్వాన సంఘ ఏర్పాటు సమావేశం

– సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర – బాపట్ల : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ బాపట్ల జిల్లా రెండవ మహాసభ ఆహ్వాన సంఘ ఏర్పాటు సమావేశం శనివారం అద్దంకి పట్టణంలోని భూపేష్ భవన్ (సీపీఐ నియోజక వర్గ కార్యాలయం) సాయం త్రం 4:30 గంట లకు జరుగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగర కొండ తెలిపారు. ఈ సమా వేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లివిల్సన్ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. బాపట్ల జిల్లా సీపీఐ కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు, నియోజకవర్గం మండల, గ్రామ శాఖ కార్యదర్శులు పార్టీ సభ్యులు, శ్రేయోభిలాషులు అందరూ సకాలంలో హాజరు కాగలరని కోరారు.

భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు

- కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర – బాపట్ల : భూమి దస్త్రాలతోనే రెవెన్యూశాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.రెవెన్యూ దినోత్సవం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది.ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ అధికారులు,సిబ్బందిని జిల్లా కలెక్టర్ అవార్డులు, జ్ఞాపికలతో సత్కరించారు.విజ్ఞానం పెంచుకుంటేనే రెవిన్యూశాఖ ద్వారా ప్రజలకు విశేష సేవలు అందించగలమని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ శాఖలన్నింటికీ మాతృ శాఖగా రెవెన్యూ శాఖ నిలుస్తోందన్నారు.ప్రత్యేక గుర్తింపు ఉన్న రెవెన్యూ శాఖ పుట్టినరోజును ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవడానికి అనుమతులు ఇవ్వడం సంతోషదాయకమన్నారు.240 సంవత్సరాల క్రితం రెవిన్యూ బోర్డు ఏర్పాటు కాగా,ఆ రోజునే రెవిన్యూ డేగా పాటిస్తున్నట్లు చెప్పారు.ఆర్ఎస్ఆర్ మొదలైన నాటి నుండి రెవెన్యూకు ప్రత్యేక హోదా ఉందన్నారు.రెవిన్యూలో భూమి దస్త్రాల విలువ రూ.కోట్లతో సమానమన్నారు. ఇందులో పనిచేస్తే ఎంతో విలువ,హోదా లభిస్తుందన్నారు. విపత్తు సమయాలలో రెవెన్యూ శాఖ ఉద్యోగుల సేవలు వెల కట్టలేనివ న్నారు. అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేసేది రెవెన్యూ శాఖ ఒకటేన న్నారు. రెవెన్యూశాఖలో అన్ని హోదాలలో శిక్షణ పొందిన తరువాతనే ఐఏఎస్‌లుగా నియమితులవుతారన్నారు.రెవిన్యూ శాఖలోకి వచ్చిన ప్రతి ఉద్యోగి చట్టాలు,జీవోలపై అవగాహన పొందితేనే ప్రాధాన్యత మరింత పెరుగుతుందన్నారు.ప్రజలకు విశేష సేవలందించే భాగ్యం రెవిన్యూశాఖ ద్వారానే ఏర్పడుతుందన్నారు.నూతనంగా రెవిన్యూలోకి వచ్చే ఉద్యోగులకు చట్టాలపై కనీసం అవగాహన ఉండటం లేదన్నారు.విధుల నిర్వహణలో మరింత ప్రావీణ్యం పొందాలన్నారు.ఈనెలఖరకు ఉద్యోగ విరమణ ముగ్గురు తహసీల్దార్లు సీతారత్నం,త్రిపుర బాల సుందరమ్మ,వెంకటరత్నంలను ప్రత్యే కంగా అభినందించారు.జనన,మరణ,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే ప్రత్యేక అధికారాలున్న రెవెన్యూశాఖ మాతృశాఖగా ప్రాచుర్యం పొందిందని జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్ చెప్పారు.విపత్తు, ఎన్నికల నిర్వహణ సమయంలో రెవిన్యూ శాఖ కీలకపాత్ర పోషిస్తుంద న్నారు. రెవెన్యూ బోర్డు ఏర్పాటైన నాటి నుంచి రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన అధికారాలతో ముందుకు సాగుతోందన్నారు.

రెవెన్యూ అధికారులు భూ పరిపాలన అధికారులుగా వ్యవహరించడం విశేషం అన్నారు.రెవిన్యూ శాఖకు ఉన్న విస్తృతమైన అధికారాలను వివరించారు.ప్రజలకు నిరంతరం సేవలందించే ప్రత్యేక హోదా రెవెన్యూ శాఖకు ఉందని బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా చెప్పారు. ప్రభుత్వంలో రెవెన్యూశాఖ ముఖ్య పాత్ర పోషిస్తుంద న్నారు. ప్రజలకు న్యాయం చేయడంలోనూ ప్రథమంగా నిలుస్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థ విస్తృతమైన సేవలను ప్రభుత్వం గుర్తిస్తుందన్నారు.రెవెన్యూ ఉద్యోగాలు బాగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని కెఆర్ఆర్‌సి ఉపకలెక్టర్ లవన్న చెప్పారు.భూమికి అన్ని రకాల భూములకు యాజమాన్య హక్కులు కలిగి ఉండేది, కల్పించేది రెవెన్యూ శాఖ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కనకరాజు, తహసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి

- ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర – రేపల్లె : మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో తీర్మానం చేసిన పది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వ ర్యంలో రేపల్లె మున్సిపల్ కార్యా లయం వద్ద కార్మికులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐటీ యూసీ రేపల్లె ఏరియా గౌరవ అధ్యక్షులు గొట్టు ముక్కల బాలాజీ మాటా ్లడుతూ బ్రిటిష్ కాలం నాటి నుంచి ఉన్న 8 గం టల పని విధానం కొనసాగుతుందన్నారు. 11 సంవత్సరాల క్రితం బీజేపీ నాయకత్వంలో కేంద్రం లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్పొరేటర్లు ఊడిగం చేయడం కోసం కార్మికుల పై కక్షగట్టి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. మోదీ ప్రభుత్వం చెప్పిందే తడువుగా రాష్ట్రంలోని కూటమి ప్రభు త్వం 10 గంటల పని విధానాన్ని అమలు చేసేందుకు క్యాబి నెట్‌లో తీర్మానం చేయడం, రాత్రివేళల్లో మహిళ లచే పనులు చేయించాలన్న ఆలోచన దుర్మార్గమ న్నారు. తక్షణమే క్యాబి నెట్ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీం వర్కర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని బాలాజీ కోరారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, శివరామకృష్ణ, సాంబశివ రావు, బి.దుర్గారావు, యల్లారావు, వీరా స్వామి, అనురాధ, దుర్గాభవాని, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

బర్లీ రైతులకు బాసటగా కూటమి సర్కార్

- రైతు సమస్యను బాధ్యతగా తీసుకున్న ప్రభుత్వం
- సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి
- బర్లీ కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- సమస్య పరిష్కారంలో సాంబన్న సూపర్ సక్సెస్

విశాలాంధ్ర –యద్దనపూడి : పొగాకు సాగు ఏళ్లుగా ఇదే వారి జీవనా ధారం. ఆరుగాలం శ్రమించి వేలాది ఎకరాల్లో పండించి తీరా పంట చేతికొచ్చే సమయానికి ధర లేకపోతే గిట్టుబాటు కాకపోతే మధ్యవర్తులు నిలువునా ముంచేస్తే ఆ బాధ వర్ణనా తీతం. కుటుంబాన్ని పోషించుకోలేక, కష్టాన్ని రోడ్డుపై వదిలేయలేక, వచ్చిం దేచాలనుకునే వారు కొందరైతే, ఆవేదనతో ఆత్మహత్యలకు పాల్పడే వారు మరికొందరు, ఇలా దిక్కు తోచని స్థితిలో ఉన్న వేలాది రైతన్నల దీనావస్తను చూసి చలించిపోయిందో హృదయం.వారికి అండగా నిలవా లని పరితపించింది,తన సంకల్ప బల ంతో ప్రభుత్వాన్ని కదిలించింది. పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనా లన్న సంచలన నిర్ణయానికి కారణ మైంది.పేదోడి కష్టం తెలిసిన ఆ సున్నిత హృదయం పేరే ఏలూరి సాంబశివరావు, దశాబ్దాలుగా పర్చూరు ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఆయనకు అక్కడి రైతుల కష్టం తెలుసు బర్లీ కొనుగోళ్లలో దళారులు చేస్తున్న మోసం తెలుసు అమాయక రైతుల ఆవేదనా తెలుసు.అందుకే కూటమి ప్రభుత్వం రాగానే రైతులను ఆదుకునేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు.చివరకు ముఖ్య మంత్రి చంద్రబాబు ఆశీస్సులు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్నేహ హస్తం అధికారుల సహకారంతో సాధిం చారు. ప్రభుత్వమే బాధ్యతగా తీసు కొని అన్నదాతలకు అండగా నిలిచేలా సంచలన చరిత్రకు శ్రీకారం చుట్టారు వేలాది కుటుంబాల్లో ఆనందం నింపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అన్నదాతలకు బాసటగా నిలుస్తుంది. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వమే మార్క్ఫెడ్ ద్వారా బర్లీ పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టింది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృషి పట్టుదలతో ముఖ్య మంత్రి చంద్రబాబు సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు ప్రత్యేక చొరవతో ప్రభు త్వం మార్క్ఫెడ్ ద్వారా బర్లి కొను గోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గ్రేడ్ వన్ రూ. 12000 వేలు,గ్రేడ్–2 రూ. 6 వేల చొప్పున కొనుగోలు చేసే ందుకు ప్రభుత్వం నిర్ణయం తీసు కుంది. దీంతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా పర్చూరు మార్కెట్ యార్డ్ తో పాటు పలుచోట్ల నల్లబర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టింది.దీంతో సుమారు 70 వేల ఎకరాలలో 60 మిలియన్ల పొగాకు పంటకు సరైన ధర లభించనుంది.

చంద్రన్నను ఒప్పించి...బర్లీ రైతుకు అండగా... నల్లబర్లీ రైతులు దయనీయ పరిస్థితిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.కంపెనీలు కొనుగోలుకు ముందుకు రాక.సరైన ధర లేక,పంట నిల్వ చేయలేక రైతులు తీవ్ర మనోవేదన చెందుతున్నారని వివరించారు.రైతుల కష్టాలకు చెలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్‌లను సమస్య పరిష్క రించేలా చొరవ చూపాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆదేశాలతో కదిలిన యంత్రాంగం పలుమార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతు సమస్యలపై ముఖాముఖి నిర్వహించారు.

రైతు కుటుంబాల్లో సంబరం :

తీవ్ర అలజడి ఆందోళనలో ఉన్న బర్లీ రైతులకు ప్రభుత్వం కొండంత అండగా నిలవడంతో కుటుంబాల్లో ఆనందం వెల్లివిరిసింది.కంపెనీలు కనికరించుక,ధర పతనం కావడం తో దిక్కుతోచని స్థితిలో ప్రభుత్వమే నేరుగా రైతుల చెంతకు వచ్చి పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మంత్రి అచ్చెన్నకు అన్నదాతల ఆప్తమిత్రుడు సాంబన్నకు సోదరులు చరిత్రలో ఎక్కడా లేని విధంగా చైతన్య రథాలతో, పూలవర్షంతో బాణాసంచా కాలుస్తూ,కదం తొక్కుతూ సంఘీభావాన్ని తెలిపారు.

ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయండి

- రైతులలో ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి
- ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి
- రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహం
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

విశాలాంధ్ర–మార్టూరు : పర్చూరు నియోజక వర్గంలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించ డానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఆయిల్ ఫామ్ కంపెనీ అజంతా సోయ లిమిటెడ్ ప్రతినిధులు ఎమ్మెల్యే ఏలూరితో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారని,వేలాది ఎకరాల్లో సాగు చేసేం దుకు సిద్ధంగా ఉన్నారని, ఈ ప్రాంతంలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలన్నారు.ఫ్యాక్టరీ ఏర్పడితే స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు లబ్ధి చేకూరుతుందన్నారు. వ్యవసాయ రంగానికి ప్రోత్సా హం కలుగుతుందని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. మార్టూరు మండల ఉద్యాన రైతులు వినూత్న సాగుకు మారలేలా ఎన్నడూ లేని విధంగా ప్రభు త్వం నుంచి పామాయిల్ సాగుచేపట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఒక హెక్టార్‌కురూ. 20 వేల విలువచేసే 150 మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.అంతేకాక నాలు గేళ్ల పాటు ఏడాదికి రూ.5250 చొప్పున హెక్టార్కు మెయింటెనెన్స్ కింద పెట్టుబడి అందజేసేలా కూటమి ప్రభుత్వం ఉద్యాన శాఖకు అనుసంధాని ంచిందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. ఈ సమా వేశంలో అజంతా సోయా కంపెనీ ప్రాజెక్టు హెడ్ పాశం సుధాకర్‌రెడ్డి, మేనేజర్ సర్తాజ్ బాషా, హార్టికల్చర్ అధికారి హనుమంతు నాయక్ పాల్గొన్నారు.